
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
బుధవారం
16.04.2025

సంపుటి : 15 సంచిక: 217
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్



## చాహల్ మాయాజాలం.. కోల్‌కతాపై పంజాబ్ థ్రిల్లింగ్ విజయం

ఐపీఎల్ 18వ సీజన్‌లో భారీ స్కోర్ల మ్యాచ్‌లకు ఏమాత్రం తీసిపోని విధంగా లో స్కోరింగ్ గేమ్‌లోనూ ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. ముల్లనూర్ వేదికా పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ థ్రిల్లర్‌ను తలపించింది. కొండంత స్కోర్ కొడుతుందనుకున్న పంజాబ్ 15.3 ఓవర్లకే కుప్పకూలగా.. హిట్టర్లతో నిండి కోల్‌కతా ఇన్నింగ్స్ 15.1 ఓవర్లకే ఆలౌట్ అయింది. 112 పరుగుల ఛేదనలో యజ్వేంద్ర చాహల్(4-28) విజృంభణతో అల్లాడిన డిఫెండింగ్ ఛాంపియన్‌ను ఆండ్రూ రస్సెల్(17) గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డాడు. కానీ, యాన్సెన్ అతడిని బౌల్డ్ చేసి పంజాబ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. టీ20 క్రికెట్ అంటేనే సంచనాలకు నెలవు. అంచనాలు తలకిందులు కావడం అన్నది ఈ ఫార్మాట్‌లో మామూలే. ఐపీఎల్ 18వ సీజన్ అచ్చం అలానే సాగుతోంది. సన్‌రైజర్స్‌పై 245 రన్స్ కొట్టిన పంజాబ్ కింగ్స్.. సొంతగడ్డపై 111కే ఆలౌట్ అయింది. స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా ఛేదిస్తుంది అనుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ అనూహ్యంగా 16 పరుగుల తేడాతో ఓడిపోయింది.

# పాలిటిక్స్ లో మరో 'కొత్త' రచ్చ

- హాట్ టాపిక్ గా మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కామెంట్స్
- బిల్డర్లు ప్రభుత్వాన్ని పడగొట్టమంటున్నరంటూ వ్యాఖ్యలు
- కొత్త ప్రభాకర్ మాటలపై రాష్ట్ర మంత్రులు ఫైర్
- ఎమ్మెల్యే మాటల వెనుక కేసీఆర్ ఉన్నారంటూ విమర్శలు
- ఒక్కరోజులోనే మాటమార్చిన ప్రభాకర్ రెడ్డి
- రేవంత్ సర్కారు ఐదేళ్లు ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడి



**చట్టం, హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై హాట్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, ఇండస్ట్రియలిస్టులు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని ఆయన చేసిన కామెంట్స్ రాజకీయ దుమారాన్ని రేపాయి. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, ఆ ఖర్చును తామే భరిస్తామంటున్నారని, పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మరోవైపు.. బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు లబోదిబోమంటున్నారన్నారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని కొత్త ప్రభాకర్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈ కామెంట్స్‌పై కాంగ్రెస్ నేతలు స్పందించారు. మంగళవారం సీఎల్పీ భేటీకి ముందు నోవాటేల్ వద్ద కాంగ్రెస్ నేతలు మీడియాతో మాట్లాడారు. దుబ్బాక ఎమ్మెల్యే ఆరోపణలపై తక్షణం విచారణ జరపాలని విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని రిక్వెస్ట్ చేశారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామని విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎంను కోరుతామన్నారు. కుట్ర కోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈర్ష్య ఎందుకని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. అందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలనే కోరుకుంటున్నారని, మరో ఐదేళ్లు కూడా మా ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

**కేసీఆర్ ఆత్మ కొత్త ప్రభాకర్ రెడ్డి: పొంగులేటి**

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర జరుగుతోందని హాట్ కామెంట్స్ చేశారు. కుట్రలో భాగంగానే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. ప్రభుత్వాన్ని కలుస్తామని బీఆర్ఎస్ నేతలు పదే పదే అంటున్నారు.. ప్రజా బలం లేని బీఆర్ఎస్ రూ.వేల కోట్లతో రాజకీయం చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చాలనేది కేసీఆర్ ఆలోచనేనని.. కేసీఆర్ నోటి వెంట వచ్చిన మాటలే కొత్త ప్రభాకర్ రెడ్డి నోట వచ్చాయని సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్ ఆత్మ కొత్త ప్రభాకర్ రెడ్డి మంత్రి హాట్ కామెంట్స్ చేశారు. భూభారతి రావడంతో అక్రమంగా భూములు పొందిన వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఫైర్ అయ్యారు.కొత్త ప్రభాకర్ రెడ్డి కామెంట్స్ పై స్పందించిన టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉందన్నారు. ఇలాంటి చోటా మోటా వ్యాఖ్యలకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజా బలం ఉందని స్పష్టం చేశారు.

**చేతులు కట్టుకుని కూర్చోలేదు: మంత్రి పొన్నం**

కొత్త ప్రభాకర్ రెడ్డి కామెంట్స్ పై మంత్రి పొన్నం సెటైరికల్ కౌంటర్ వేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డిది ట్రాన్స్ పోర్ట్ వ్యాపారం అనుకున్నా.. కానీ ఈ మధ్య జ్యోతిష్యం కూడా చెబుతున్నారని విమర్శించారు. మీరు ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటే ఊరుకుంటామా? అని ప్రశ్నించారు. పడగొట్టుదాం రండీ అంటే పోవడానికి ఇక్కడ ఎవరూ చేతులు కట్టుకుని కూర్చోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి కి నార్కో ఎనాలసిస్ టెస్ట్ చేపించాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. విచారణ చేయించి.. నిజాలు చెప్పించాలని సీఎంను కోరారు. బీజేపీతో కలిసి గుజరాత్ వ్యాపారులతో కలిసి బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని, సిగ్గు శరం లేకుండా ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆరోపించారు.

**వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే**

అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడటంతో కొత్త ప్రభాకర్ రెడ్డి వివరణ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ఉండాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పరిపాలించాలని కేసీఆర్ కోరుకుంటున్నట్లు.. చెప్పుకొచ్చారు. ప్రభుత్వాన్ని కూలగొట్టాలని మేము ఎప్పుడు కూడా ప్రయత్నం చేయలేదని... ఇక చేయబోమని స్పష్టం చేశారు. గజ్వేల్ మాత్రమే కాదు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ భూ దందాలు జరిగిన తెలంగాణ ప్రభుత్వం బయటికి తీయాలని కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రభుత్వాన్ని మేమేందుకు కూలుస్తాం



**చట్టం, హైదరాబాద్:** తెలంగాణలో భూములు, మద్యం అమ్మకాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో గత బీఆర్ఎస్ సర్కారుతో కాంగ్రెస్ పోటీపడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ఆయన ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొడితే బీజేపీకి వచ్చే లాభం ఏంటని ఆయన ప్రశ్నించారు. తొందరపడి తెలంగాణలో ప్రభుత్వాన్ని కూలగొట్టమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రభుత్వానికి ఐదేళ్లు సమయం ఉందన్నారు.

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం మాదే..**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టే ఉద్దేశం బీజేపీకి లేదని కిషన్ రెడ్డి తెలిపారు. దీంతో బీజేపీకి వచ్చే లాభమేమీ లేదన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వంపై జనాల్లో వ్యతిరేకత ఉంది. అది అందరికీ తెలుసు. వచ్చే ఎన్నికల్లో గెలుపు బీజేపీదే. హెచ్‌సీయూలో చెట్లు కొట్టిన వీడియో పోస్టుపై నాపై కేసు పెడితే పెట్టుకోండి. భావితరాలకు ల్యాండ్ కాపాడాల్సిన బాధ్యత మనపైన ఉంది. భూములు అమ్మకం ద్వారానే ప్రభుత్వం నడపాలని అనుకోవద్దు. రేవంత్ ఏ బ్రాండ్ అనేది వచ్చే ఎన్నికల్లో తేలుతుంది. నేషనలిజమే నా బ్రాండ్. ప్రాజెక్ట్ పూర్తి కాకుండా ఎస్ఎల్‌బీసీపై నేషనల్ డ్యాం సెక్యూరిటీ అథారిటీకి ఎలా ఫిర్యాదు చేస్తాం? సింగరేణి కార్మికులపై వేసిన ఐటీ పన్నులు మేం అధికారంలోకి వస్తే రీయింబర్స్ చేస్తాం. సింగరేణి కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేస్తారు. వాళ్లది వైట్ కాలర్ జాబ్ కాదు' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**అదనంగా 5 కిలోల బియ్యం ఇవ్వాలి..**

ఏ రాష్ట్రంలోనైనా ఆ రాష్ట్ర ప్రజల అవసరానికి అనుగుణంగా కేంద్రం సన్న బియ్యం ఇస్తోందని.. కొన్ని రాష్ట్రాల్లో గోధుమల సైతం సరఫరా చేస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. 'కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కోటా కాకుండా ప్రతీ లబ్దిదారుడికి కాంగ్రెస్ సర్కారు అదనంగా ఐదు కేజీల సన్న బియ్యం ఇచ్చి చూపించాలి. దొడ్డు బియ్యం పైసలతోనే సన్న బియ్యం ఇస్తున్నారు. దీంట్లో కొత్తగా ఏముంది? అన్యాయంగా వక్ఫ్ పేరుతో ఆక్రమించిన భూముల కోసమే కొంతమంది ఆందోళనలు చేస్తున్నారు. ఎంఐఎం నేతలు, అక్రమంగా లబ్ది పొందిన వారే ఆందోళనల్లో ఉన్నారు. ఏ ఒక్క సామాన్య, పేద ముస్లిం కూడా ఆందోళన చేయడం లేదు. వక్ఫ్ సవరణ చట్టం మీద భూ బకాసురులు ఉద్యమం చేస్తున్నారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు.. వక్ఫ్ బోర్డుకు సంబంధం లేదు' అని కిషన్ రెడ్డి అన్నారు.

## రైతన్నకు తీపి కబురు

- ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం
- జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువ వర్షా లు పడే చాన్స్
- పశ్చిమ, దక్షిణ భారతంలో సమృద్ధిగా వానలు
- భారత వాతావరణ శాఖ వెల్లడి



**చట్టం, ఢిల్లీ:** దేశానికి ఈ ఏడాది రుతుపవన కాలం ఆశాజనకంగా కనిపిస్తోంది. భారత్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం రంగం వాటా 18 శాతం ఉన్నందున.. ఇది రైతులకు శుభవార్త అని నిపుణులు అంటున్నారు.'జూన్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు 87 సెంటీ మీటర్లుగా ఉండగా.. ఈసారి 105 శాతం అధిక వర్షపాతం నమోదవుతుంది' అని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మొహపాత్ర వెల్లడించారు. ఈ సారి ఎల్‌నినో లాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం లేదని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ కూడా ఇటీవల తన నివేదికను విడుదల చేసింది. రాబోయే 'నైరుతి' సీజన్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. మార్చి వరకు వాతావరణ పరిస్థితులు, పలు అంశాలను విశ్లేషించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించింది. జూన్ నుంచి సెప్టెంబరు మధ్యకాలంలో దేశంలో సగటున 868.6 మి.మీ వర్షం కురుస్తుందని అంచనా వేస్తోంది. నైరుతి సీజన్ నెమ్మదిగా ప్రారంభమైనా మధ్యలో వర్షాలు వేగం పుంజుకోనున్నాయని పేర్కొంది. పశ్చిమ, దక్షిణ భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

## ఆ టైమ్ లో పంత్ నిర్ణయం తప్పు



**చట్టం, స్పోర్ట్స్:** లక్నో సూపర్ జెయింట్స్ , చెన్నై సూపర్ కింగ్స్‌కు మధ్య సోమవారం జరిగిన మ్యాచ్ లో సీఎస్కే గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో కెప్టెన్‌గా అనుభవలేమితో బౌలర్ల ఎంపికలో రిషబ్ పంత్ తీసుకున్న ఓ నిర్ణయం బెడిసి కొట్టింది. దీంతో చెన్నై చేతిలో లక్నో ఓడిపోయింది. చక్కగా బౌలింగ్ చేస్తున్న రవి బిష్ణోయ్‌కు ఆఖరి ఓవర్లలో బాల్ ఇవ్వకుండా పంత్ పేసర్ల వైపు ఇంట్రెస్ట్ చూపించాడు. ఈ వ్యూహాత్మక తప్పిదమే లక్నో ఓటమికి కారణమైందని క్రికెట్ క్రిటిక్స్ అంటున్నారు. చెన్నై విజయానికి చివరి నాలుగు ఓవర్లలో 44 పరుగులు అవసరమైన వేళ క్రీజులో ఎంఎస్ ధోనీ, శివమ్ దూబే ఉన్నారు. ఈ సమయంలో కెప్టెన్‌గా రిషభ్‌పంత్ తీసుకున్న నిర్ణయాల్లో ఒత్తిడి, అనుభవలేమి స్పష్టంగా కనిపించింది. అప్పుడు అవేశ్ ఖాన్, శార్దూల్ ఠాకూర్‌తో బౌలింగ్ వేయించాడు. కానీ అప్పటివరకు మూడు ఓవర్లు వేసి కేవలం 18 రన్స్ మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టిన రవి బిష్ణోయ్ చేతికి బంతిని కూడా ఇవ్వలేదు. ఇంతకు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్‌కు జరిగిన మ్యాచ్‌లో ధోనీని కేవలం 1 పరుగుకే సునీల్ నరైన్ తన అద్భుతమైన బంతితో ఎల్‌బీడబ్ల్యూ చేసి పెవిలియన్‌కు పంపాడు. ఈ మధ్య ధోనీ పేస్‌ను ఆడుతున్నంత అలవోకగా స్పిన్‌ను ఎదుర్కోలేకపోతున్నాడు. పంత్ కనీసం ఈ విషయాన్నీ గుర్తించకుండా ఆఖర్లో పేస్ వైపే మొగ్గు చూపాడు. బంతిని రవి బిష్ణోయ్‌కు ఇచ్చిఉంటే మాత్రం ఏదైనా మ్యాజిక్ జరిగి ఉండేదేమో! చక్కటి రిథమ్‌లో బంతులు సంధించిన ఈ లెగ్ స్పిన్నర్‌తో పూర్తి కోటా ఓవర్లు వేయించకపోవడం నిజంగా పంత్ చేసిన పెద్ద తప్పిదమే అని క్రికెట్ క్రిటిక్స్ అభిప్రాయపడుతున్నారు.

**ధోని గురించి ప్రత్యేకంగా చెప్పలేం..**

మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో రవి బిష్ణోయ్ మాట్లాడాడు. 'డెత్ ఓవర్లలో నేను బౌలింగ్ చేస్తాను అని పంత్‌ను అడగలేదు. కానీ కెప్టెన్ నన్ను గమనించి బంతిని నాకు అందించాలనే ఆశతో మధ్యలో రెండుసార్లు పిచ్ వైపు వెళ్లాను. కానీ అది జరగలేదు. పంత్ వేరే ప్రణాళికలతో ఉన్నాడేమో అని అనుకున్నాను. ఇక ధోనీ గురించి ప్రత్యేకంగా చెప్పేది ఏముంది?బంతి అతని రాడార్‌లో ఉంటే, అందులోనూ తనకు కలిసివచ్చిన రోజున అతడు ఆకాశమే హద్దుగా చెలరేగుతాడు' అని రవి బిష్ణోయ్ అన్నాడు.

## రెడ్ జోన్ లో ఢిల్లీ.. ముంబయి

- దేశ రాజధానిలో పొల్యూషన్ ఎక్కువైంది
- ఇక్కడ మూడ్రోజులు ఉంటే రోగాల బారిన పడతాం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కామెంట్స్



**చట్టం, ఢిల్లీ:** దేశ రాజధానిలో కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ఢిల్లీలో మూడ్రోజులుంటే రోగం రావడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో ఢిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఢిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుష్షు 10 ఏళ్లు తగ్గుతుందన్నారు.ఇప్పటికైనా ప్రజలు మేల్కొని ఫ్యుయల్ తో నడిచే వెహికల్స్ వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని గడ్కరీ సూచించారు.

**పర్యావరణాన్ని కాపాడుకోవాలి..**

రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన ఫ్యుయల్ ను దిగుమతి చేసుకుంటున్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వాడాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ సిటీ తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో ఢిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా ఢిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుష్షు దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు గతేడాది విడుదలైన లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది.

## కాంగ్రెస్ పార్టీని వీడను

- జిల్లాలో పదేళ్లుగా ఒంటరి పోరాటం చేస్తున్నా
- సీనియర్ నేత జీవన్ రెడ్డి కామెంట్స్

**చట్టం, జగిత్యాల:** పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి స్పందించారు. అవన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. జగిత్యాల జిల్లాలో పదేళ్లుగా ఒంటరిగా పోరాటం చేశానన్నారు. కాంగ్రెస్ అంటే జీవన్‌రెడ్డి.. అనే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేశానని చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'కాంగ్రెస్‌లో వీహెచ్ తర్వాత నేనే సీనియర్‌ను. జానారెడ్డి కూడా నాకంటే నాలుగేళ్ల తర్వాత వచ్చారు. పార్టీలో సీనియార్టీకి స్థానం ఏమిటనే బాధ నాలో ఉంది. కొందరు సీనియర్లు వారి అభిప్రాయాలతో మాట్లాడి ఉండొచ్చు' అని జీవన్‌రెడ్డి తెలిపారు. సీనియార్టీకి తగిన గుర్తింపు లేనప్పుడు కచ్చితంగా అసంతృప్తి ఉంటుందని అన్నారు. అంతమాత్రాన పార్టీ మారుతానని అంటే ఎలా అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ నియంతృత్వ, అప్రజాస్వామిక విధానాలపై పోరాడిన ఏకైక నాయకుణ్ని తానే అని శాసనసభలో గానీ, శాసనమండలిలో గానీ కాంగ్రెస్ పార్టీ కోసం రేవంత్ రెడ్డి ఎంత పోరాటమైతే చేశారో అంతకు ఏమాత్రం తక్కువ గానీ పోరాటం తాను కూడా చేసినట్లు జీవన్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీలో సీనియర్ నాయకులైన ప్రేమ్ సాగర్ రావు, రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవులు కావాలని కోరుకోవడంలో తప్పేముందని అభిప్రాయపడ్డారు. భూ భారతితో రైతులకు లబ్ధి చేకూరుతుందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.



## గ్లోబల్ బిజినెస్ హబ్ గా హైదరాబాద్

- సిటీలో కమర్షియల్ స్పేస్ కు ఫుల్ డిమాండ్
- ఢిల్లీ, చెన్నైతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు
- ఏడాదిలోనే 70కి పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు వచ్చాయి
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కామెంట్స్
- కాగ్నిజెంట్ క్యాంపస్‌లో జీసీసీ సెంటర్ ప్రారంభం



**చట్టం, హైదరాబాద్:** గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను మంగళవారం ఆయన మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు.'ఢిల్లీ, చెన్నైలాంటి మెట్రో సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. అమెజాన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు' అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు వరల్డ్ మెయిన్ హెడ్డాఫీసుగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి తెలిపారు.

కాగ్నిజెంట్ లోపలే జీసీసీ సెంటర్

అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి ఈ గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది.వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించింది. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ఏఐ ఆధారిత ప్లాట్ ఫార్మ్‌లైన న్యూరో, ఫ్లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది.

# ఓపెన్ ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్ష హాల్లో సెల్ ఫోన్లు అనుమతించొద్దు




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణా ఓపెన్ స్కూల్ మరియు ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కు సంబంధించి పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ ఎట్టి పరిస్థితుల్లో కూడా పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోను అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారము కల్లెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు పరీక్షా కేంద్రాలచీఫ్ సూపర్డెంట్ లు ఫ్లైయింగ్ స్క్వార్డ్ లకు తెలంగాణా ఓపెన్ స్కూల్ ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 8 సెంటర్లు ఏర్పాటు చేయగా ఓపెన్ స్కూల్ వికారాబాద్ రెండు సెంటర్లు, తాండూర్ ఒకటి, ఓపెన్ ఇంటర్ వికారాబాద్ మూడు సెంటర్లు, తాండూర్ రెండు సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు, మద్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, పరీక్షలు తేదీ 20.04.2025 నుండి 26.04.2025వరకు పరీక్షలు ఉంటాయని, ఎలాంటి మాస్ కాపి జరుగకుండా పూర్తి స్థాయిలో చెకింగ్ చేసి పంపించాలని, ప్రశ్నా పత్రాలు ఇచ్చేటపుడు సంస్కృతం, తెలుగు కోడ్ నెంబర్లు చేక్ చేసి ఇవ్వాలని ఆదేశించారు. పరీక్ష సెంటర్ దగ్గరలో జిరాక్స్ సెంటర్లను మూసి వెయిం చాలని ,పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశించే ఏ వ్యక్తి దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలు లేదన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదని ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా జాగ్రతగా పరీక్షల నిర్వహణ జరగాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశించి వ్యక్తులు అనగా పరీక్ష కేంద్రం సిబ్బంది మరియు స్క్వాడ్స్ తప్ప వేరే ఎవరు ప్రవేశించరాదని ,ప్రతి విద్యార్థిని తప్పకుండా క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత ఎలాంటి మెటీరియల్స్ లేదని నిర్ధారించుకొని కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం లో కచ్చితంగా సి సి కెమెరాలు , మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, లైటింగ్, ఫ్యాన్స్ ఉండేవిధంగా పరీక్ష కంటే ముందు రోజే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.. సూచనలను కచ్చితంగా పాటించాలి ఏ విధమైన పొరపాటు జరిగిన కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, డి ఎస్ పి లు శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, ఎ సి జి రామ్ రెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుని పరామర్శించిన కవిత..



**చట్టం బీర్కూర్ :** బాన్సువాడ పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు దండు విజయకుమార్ అనారోగ్యంతో ఉండడంతో విజయ్ స్వగృహం నగరంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి పరామర్శించారు. ఆమె వెంట నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు బాన్స్ వాడ మలి దశ ఉద్యమకారులు ఉడుత గంగాధర్, గంజివార్ చందు, అగ్లవే రాజు, గైని గంగారాం, భాస్కర్ గౌడ్, ఖాదర్, ఎర్రవతి సాయిబాబా, మహేష్, కృష్ణ, తదితర ఉద్యకారులు పాల్గొనటం జరిగినది.

## బోనం ఎత్తుకున్న పోచారం కాసుల..



**చట్టం బీర్కూర్:** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని 12 వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో జరిగిన బోనాల పండుగలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఈ సందర్భంగా వారు బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనం సమర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,ప్రతి ఒక్కరికి ఆ తల్లి దీవెనలు లభించాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సిఎం సహాయనిధి చెక్కు అందచేత..



**చట్టం బీర్కూర్:** బీర్కూరు మండల కేంద్రానికి చెందిన చామకుర నాగమణి 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా పోచారం కుటుంబం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శశికాంత్,మాజీ ఎంపీటీసీ సందీప్,మాజీ కోఆప్షన్ నాయక్, కొరిమెరఘు, మన్నన్ శివాజీ తదితరులున్నారు

## జేఎల్ఎం షాపింగ్ మాల్ ముందు యాక్సిడెంట్

- ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- ఇంత జరిగిన స్పందించని సంబంధిత అధికారులు...?
- జేఎల్ఎం షాపింగ్ మాల్ వెనుక ఉన్న అధికారులు ఎవరు?




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో జేఎల్ఎం షాపింగ్ మాల్ ప్రారంభమైన మొదలుకొని సమస్యల మీద సమస్యలు తలెత్తుతున్న కానీ సంబంధిత అధికారులు మాత్రం స్పందించడం లేదని తీన్మార్ మల్లన్న టీం సంబంధిత అధికారులకు సమస్యల గురించి వివరించిన కానీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. షాపింగ్ మాల్ ముందు పార్కింగ్ చేయడానికి స్థలం లేక రోడ్డుపై పార్కింగ్ చేయడంతో సోమవారం రాత్రి ఓ కారు బైకు యాక్సిడెంట్ గురికావడం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు. యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో షాపింగ్ మాల్స్ సిబ్బంది ఎదుటి వ్యక్తులను బెదిరించడం జరిగిందని ప్రయాణికులు పేర్కొన్నారు. ఇంత జరిగిన కానీ, రోడ్డుపై పార్కింగ్ చేస్తున్న కూడా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాండూరు నుండి హైదరాబాద్ కు వెళ్లే రోడ్డు మార్గంలో ఇలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన, వాహనాలను పలువురి షాపుల ముందు పార్కింగ్ చేయడంతో మిగతా చుట్టుపక్కల షాప్ వారికి కూడా ఇబ్బంది కలిగిస్తున్నా కానీ షాపింగ్ మాల్ పై ఎలాంటి చర్యలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. చర్యలు తీసుకోకపోవడం పై వికారాబాద్ పట్టణ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంత జరిగినా అధికారు మౌనం ఎందుకో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

## విఠల్ నగర్ కు చెందిన మహిళ ఆత్మహత్య



**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని లో ఉదయం 10 గంటల సమయంలో విటల్ నగర్ కు చెందిన ఎండీ సాజిదా (42), ముస్లిం ,విటల్ నగర్ అను ఆమె తన యొక్క కూతురు సానియా తన వద్ద నుండి భర్త వద్దకు వెళ్లనివ్వకుండా తనతోనే ఉండాలని, తనను విడిచిపెట్టి వెళితే ఉరివేసుకొని చనిపోతాను అని చాలాసార్లు బెదిరించింది. తన కూతురు సానియా భర్త వద్దకు వెళ్తానని బ్యాగు తీసుకుని వెళ్లగా మృతురాలు సాజీద ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి రేకుల పైపుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది, తన తల్లి మాలాన్ బి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని గోదావరిఖని వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. శ్రీనివాస్ తెలిపారు.

## గద్దపాకలో ఉచిత వైద్య శిభిరం




**చట్టం, శంకరపట్నం :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, ఆధ్వర్యంలో మంగళవారం శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ,స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు, ఆయన తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ ఘటనపై రాష్ట్ర యస్ సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యా కు పిర్యాదు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలో దళిత నాయకుని బట్టలూడదీసి అర్ధ నగ్నంగా పోలీసులు ఈడ్చుకుపోయి అరెస్ట్ చేసిన ఘటనపై పిర్యాదు చేసేందుకు హైదరాబాద్ నాంపల్లిలోని కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర యస్ సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బాధితులు ముదాం సాయిలు దళిత సంఘ జిల్లా రాష్ట్ర నాయకులతో కలిసి లింగంపెట్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి నాడు దళితుడి బట్టలూడదీసి అవమానించిన సంఘటనకు సంబంధించిన పోలీసులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర యస్ సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఇచ్చిన పిర్యాదును పరిశీలించి వెంటనే కామారెడ్డి జిల్లా ఎస్పీ తో మాట్లాడి ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేపట్టి దళితులను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## భూభారతి ఆవిష్కరణ కార్యక్రమాన్ని వీక్షించిన జువ్వాడి కృష్ణారావు



**చట్టం కోరుట్ల :** గత శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్ తొలగించి భూభారతి పోర్టల్ ను తీసుకువచ్చిందని దీనివల్ల రైతుల భూసమస్యలు పరిష్కరించబడతాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పోర్టల్ ఆవిష్కరించిన సందర్భంగా కోరుట్ల మండలంలోని ఐలపూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద రైతులతో కలిసి ఈ కార్యక్రమాన్ని దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వీక్షించిన అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈ వాక్యలు చేశారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో అంబేద్కర్ ఆశయాలకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని రాష్ట్రకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలంలోని చిన్నమేట్ పల్లి గ్రామంలో ఏఐసీసీ పీసిసి పిలుపుమేరకు ఈరోజు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్రలో పాల్గొని ప్రశాంగించారు. అనంతరం కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున జాతర మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు ఆసిరెడ్డి రాజేశం, రంజిత్ రెడ్డి, కాశీరెడ్డి, జనార్ధన్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బోయినపల్లి సత్యనారాయణ రావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, నాగునూరి గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గంగాధర్, సరికెల నరేష్, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, శశిందర్ రెడ్డి, జనార్ధన్, రంజిత్, గుగ్గిళ్ల సురేష్ గౌడ్, చిన్నమేట్ పల్లి గ్రామ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల హోదాల నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల సంఘాల సభ్యులు ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరించే వాళ్లు కాంగ్రెస్ నాయకులైనా.. అధికారులైనా ఊరుకోబోం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లొద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తునట్లు తెలుస్తోందని, బెదిరించే వారు కాంగ్రెస్ నాయకులైనా, అధికారులైనా ఊరుకోబోమని ఎమ్మెల్సీ కల్వకుంట కవిత అన్నారు. బాన్సువాడలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఆమె ప్రసంగించారు. బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను బెదిరించే వారి పేర్లను పింక్ బుక్ రాసుకుంటున్నామని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మాట తప్పడం, మడమ తిప్పడం కాంగ్రెస్ నైజమని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారని, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇస్తామని పదేళ్లపాటు కాంగ్రెస్ ముప్పుతిప్పలు పెట్టిందని, వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు ఆ పార్టీయే కారణమని అన్నారు. ఏడాదిన్నర పాలనలోనే ఈ స్థాయిలో వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.తెలంగాణ కోసం కేసీఆర్ కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేశారని, ఎవరో భిక్షపెడితే, ఎవరో దయతలిస్తే తెలంగాణ రాలేదని, కేసీఆర్ త్యాగం, కృషి పోరాటపటిమ వల్లే తెలంగాణ సాధ్యమైందన్నారు. తెలంగాణ ఏర్పడితే కటిక చీకటి వస్తుందని, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. కానీ తెలంగాణను కోటి ఎకరాల మాగాణాను తయారు చేసుకున్నామని, సాగునీటి పన్నును మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. రైతుబంధు, రైతు బీమా వంటి అనేక పథకాలను కేసీఆర్ అమలు చేశారని, చివరి గింజ వరకు వడ్లు కొనుగోలు చేసి కేసీఆర్ చరిత్ర సృష్టించారన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి, బాన్స్వాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబెర్ నాయకులు గణేష్ , షేక్ అఫ్రోజ్, యాదవ్ కామారెడ్డి జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



**చట్టం, భైంసా :** వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటికి ఇక్కడ ఇబ్బందులు రావద్దని, ఈ విషయంలో అధికారులు సీరియస్ గా దృష్టి సారించి ప్రజలకు నీటిని అందించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం ముధోల్ నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లోకి వెళితే ఎక్కడైనా తాగునీటి సమస్య గురించి ప్రజలు ఎక్కువగా చెబుతున్నారన్నారు. రోజుల తరబడి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వీటివల్ల ప్రజానీకానికి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని లేనిపక్షంలో బోరు బావులు వేసి తాగునీటినిచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటివరకు పలు గ్రామాల్లో ఎంపీ లాండ్స్ నిధులతో బోరు బావులు వేయించడం మోటర్లు ఇవ్వడం జరిగిందన్నారు. సమస్యను పరిష్కరించకపోతే నేరుగా సెక్రటేరియట్ కు ఫోన్ చేస్తానని లేనిపక్షంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యను విన్నవిస్తానన్నారు.

**గ్రామీణ రోడ్ల పనులు సత్వరమే ప్రారంభించండి**

గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలకు వెళ్లే రోడ్డు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ పథకం కింద తక్షణమే పానాది రోడ్ల పనులు ప్రారంభించాలన్నారు. కోట్లాది రూపాయల నిధులు ఉపాధి హామీలో వస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పనులు జరగడం లేదన్నారు. అధికారులు సిబ్బంది గ్రామాలకు వెళ్లాలని, రోడ్ల పనులకు ఎవరైనా అడ్డుపడితే తక్షణమే రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి జిల్లా అధికారులతో పాటు, ఆర్ డి ఓ, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవోలు, టి ఏ లు, ఐకెపి అధికారులు రావడంతో క్యాంపు కార్యాలయం అధికార గణంతో కళకళలాడింది. కార్యక్రమంలో ఆర్. డి. ఓ. కోమల్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్, ఇ. ఇ. లు సందీప్, రాఘవేంద్ర రాజు, తదితరులు ఉన్నారు.

## మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

- ఆపరేషన్ కాగారును వెంటనే ఎత్తివేయాలి
- సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి



**చట్టం శంకరపట్నం :** సిపిఐ ఎంఎల్ మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి అన్నారు. మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. మావోయిస్టులు ఈ రాజ్యాంగం పట్ల విశ్వాసాన్ని ప్రకటించినందున ఈ చర్చలు జరపడం సరి అయిన చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనా ప్రభుత్వాలకు మనుషులను చంపే అధికారం ఎవరికి లేదని ఆయన తెలిపారు. ఎవరు తప్పు చేసినా చట్టం ప్రకారం శిక్షించవలసిందేనని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి నిర్ణయంతో ఈ చర్చలు జరపాలని వెంకటస్వామి కోరారు. భారత ప్రభుత్వం శాంతి భద్రతల సమస్య లాగానే చూస్తుందని అందుకే వారిని అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు దోపిడి ఉన్నంతకాలం నక్సలైట్ల కార్యకలాపాలు సాగుతూనే ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. వారి సమస్యను సానుభూతి తోటి పరిష్కరించినప్పుడే సమస్య తగ్గించవచ్చని ఆయన అన్నారు. దేశంలో అందరికీ కూడు, గూడు, విద్య, వైద్యం, దొరుకుతే నక్సలైట్లతో కలిసి అడవిలో బ్రతకడానికి ఎవరు ఇష్టపడరని ఆయన స్పష్టం చేశారు. మావోయిస్టులతో చర్చలకు తక్షణమే తగిన వాతావరణం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగారును వెంటనే ఎత్తివేయాలని, చతిస్గఢ్ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆదివాసిల అనిచివేత వెంటనే ఆపాలని ఆయన కేంద్ర ప్రభుత్వంపై వెంకటస్వామి డిమాండ్ చేశారు.

## కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి సన్మానం



**చట్టం, వనస్థలిపురం :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీ ఏర్పరచుకున్న సందర్భంగా మంగళవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. నూతన కమిటీ సభ్యులు కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, ట్రెజరర్ నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు రాములు, జాయింట్ సెక్రెటరీ రవి కిరణ్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అలెగ్జాండర్, సత్యనారాయణ, మల్లారెడ్డి, ప్రభాకర్, హరి గోపాల్, అజయ్, కాశీ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామచంద్ర మూర్తి తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ మండల్ లింగంపల్లి, బొల్లారం, హనుమాజీపేట, మల్లారం, మర్రిపల్లి, అచ్చన్నపేట, నెమలిగుండు పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కే డి సి సి బ్యాంక్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు ఊటుకూరి సురేందర్ రెడ్డి, నల్ల సంజీవరెడ్డి, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నేదురి రమేష్, రోమాల ప్రవీణ్, వంగపల్లి మల్లేశం, సంఘ స్వామి యాదవ్, రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

## ఘనంగా మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి



**చట్టం, హయత్ నగర్:** టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మాతృమూర్తి అనసూయ ప్రథమ వర్ధంతి కార్యక్రమం మంగళవారం హయత్ నగర్ లోని టీ నగర్ కాలనీలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హాజరై మధుయాష్కీ గౌడ్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, నియోజకవర్గ నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అనసూయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## విద్యుత్ ప్రమాదంతో మొక్కజొన్న పంట దగ్ధం



**చట్టం భైంసా :** భైంసా మండలంలోని మహాగాం గ్రామంలో కారాగారి సాయినాథ్ అనే రైతుకు చెందిన రెండు ఎకరాల మొక్క జొన్న పంట విద్యుత్ తీగల వల్ల అగ్నికి అహుతి అయింది. దీంతో బాధిత రైతుకు లక్ష రూపాయల వరకు నష్టం జరిగింది. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మహాగాం గ్రామానికి చేరుకుని పంట నష్టాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతుకు ప్రభుత్వం ద్వారా ఆదుకునేందుకు చర్యలు చేపడతామన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ లు అప్పాల రాకేష్, చిన్నన్నతో నాయకులు భీమినేని శంకర్ తదితరులు ఉన్నారు.

# నేను కొంచెం రౌడీ టైప్



- మా పార్టీ కార్యక్తలను కొందరు ఇబ్బంది పెడుతున్నారు
- బరాబర్ వారి పేర్లను పింక్ బుక్ లో రాసుకుంటా
- మేం అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హాట్ కామెంట్స్

**చట్టం బాన్సువాడ:** తాను కేసీఆర్ అంతా మంచి వ్యక్తిని కాదని.. కొంచెం రౌడీ టైప్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొందరు అధికారులు, కాంగ్రెస్ నేతలు ఇబ్బందులు పెడుతున్నారని.. వాళ్లందరి పేర్లను పింక్ బుక్‌లో నోట్ చేసుకుంటున్నామన్నారు. అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ శ్రేణులను ఇబ్బందులకు గురి చేసిన ఏ అధికారి, కార్యకర్తలను వదిలి పెట్టే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం కామారెడ్ఇ జిల్లా బాన్సువాడలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. 'బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు' అని కవిత తేల్చిచెప్పారు.

**కాంగ్రెస్ నైజమే అది..**

మాట తప్పడం.. మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజమని కవిత విమర్శించారు. ' సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలి' అని కవిత విమర్శించారు.

**రజతోత్సవ సభకు తరలిరావాలి..**

ప్రతి ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. 'తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు. అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని అహింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాం. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. రాష్ట్రం ఏర్పాడ్డాక వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణిని తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారు' ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

## నిర్మల్ పట్టణంలో ఘనంగా గ్రాడ్యుయేట్ డే



**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్ గ్రామ శివారులో గల సెయింట్ థామస్ హైస్కూల్ లో అప్పర్ కిన్నెర్ గార్డెన్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులు ధరించిన గ్రాడ్యుయేషన్ గౌన్లు, టోపీలు ధరించిన చిన్న గ్రాడ్యుయేట్లు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి మనసులను కట్టిపడేశారు. ఈ వేడుక స్నేహపూర్వక స్వాగతంతో ప్రారంభమై, ప్రార్థన నృత్యం మరియు జ్ఞానం, అభివృద్ధిని సూచించే దీపప్రజ్వలనతో ప్రారంభించారు. స్కూల్ ఫాదర్ సేబాస్టియన్ అబ్రహం విద్యార్థులు ప్రదర్శించిన రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలు అక్కడ ఉన్న వారి అందరిన ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపాల్ సెబాస్టియన్ అబ్రహం మాట్లాడుతూ.. విద్యార్థులపై గర్వాన్ని వ్యక్తం చేస్తూ,వారి ప్రతిభకు ప్రశంసలను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ సెబెస్టియన్ అబ్రహం, వైస్ ప్రిన్సిపాల్ జోసెఫ్, కే.జీ ఇన్చార్జ్ ఎస్.సుచిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు నిరంతర సహకారం మరియు మార్గనిర్దేశానికి ధన్యవాదాలు తెలిపారు. "ఈ గ్రాడ్యుయేషన్ కేవలం ఓ కార్యక్రమం కాదు ఇది నేర్చుకునే ప్రక్రియ అని,అభివృద్ధి మరియు ప్రకాశవంతమైన భవిష్యత్తు ఆరంభానికి ఒక ఉత్సవం" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్



**చట్టం / పరకాల :** శ్రీ భద్రకాళి దేవాలయాన్ని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు, మహా ఆశీర్వచనం అందచేశారు. ఈ కార్యక్రమంలో పివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు పాల్గొన్నారు.

## SC/ST కమిషన్ చైర్మన్ కు పిర్యాదు చేసిన అంబేద్కర్ సంఘం నేతలు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** అంబేద్కర్ జయంతి రోజు లింగంపేట మండల కేంద్రంలో జరిగిన ఫ్లెక్సీ వివాదం సందర్భంగా చోటు చేసుకున్న ఘటనపై పిర్యాదు చేసేందుకు మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర SC/ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బాధితులు ముదాం సాయిలు, దళిత సంఘ జిల్లా, రాష్ట్ర నాయకులతో కలిసి లింగంపెట్ మండల కేంద్రంలో దళితుడి బట్టలూడదీసి అవమానించిన సంఘటనకు సంబంధమున్న పోలీసులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర SC/ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఇచ్చిన పిర్యాదును పరిశీలించి వెంటనే స్పందించి కామారెడ్డి జిల్లా ఎస్పీ తో మాట్లాడి ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేపట్టి దళితులను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ జ్ఞాన దీక్ష ముగింపు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా సోఫీ నగర్ లో గల బుద్ధ విహారులు గత నెల 10వ తేదీ నుండి ఏప్రిల్ 14 వరకు ప్రతిరోజు బుద్ధ విహారులు గేమ్ జ్ఞాన దీక్ష పఠనం నిర్వహించగా ప్రతిరోజు భారీ సంఖ్యలో దళితులు బౌద్ధ దీక్ష ఉపాసకులు ఉపాసికులు పాల్గొన్నారు. బుద్ధ అండ్ దమ్మ అంబేద్కర్ జీవిత చరిత్ర పై గంగన్న క్లుప్తంగా వివరించగా జ్ఞాన దీక్ష ద్వారా ప్రతి ఒక్కరూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని దీనితో మాకు చాలా జ్ఞానం కలిగిందని అంబేద్కర్ యొక్క జీవిత చరిత్ర ప్రపంచ ప్రఖ్యాత శాంతి దూత తథాగత్ గౌతమ బుద్ధుని యొక్క చరిత్రపై అవగాహన కల్పించిన గంగన్న సార్ కు మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీరు అందించిన మంచి సందేశాన్ని ఎప్పుడు మర్చిపోలేము అని ఇటువంటి కార్యకలాపాలు చేస్తుంటే మరింత జ్ఞానవంతులు అవుతామని దీని ద్వారా ఎంతో భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకొని భవిష్యత్తుకు బాటలు వేయొచ్చని కొందరు తమ తమ సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార కమిటీ సభ్యులు, వివిధ మండలానికి చెందిన బౌద్ధ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**చట్టం నేరడిగొండ :** ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభ సందర్భంగా మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నెరడిగొండ మండల కేంద్రంలో ఆయన నివాసంలో నాయకులతో కలిసి ఛలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్త వరంగల్ సభకు కంకణం కట్టుకొని చేరాలి మన నాయకుడి ప్రసంగాన్ని వినాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్ కె మహిమూద్ ఏర్పాటు చేసిన ఛలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

## భూ భారతి చట్టం పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- భూ భారతి అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి
- భూ భారతి చట్టం అమలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**చట్టం రామగుండం కమిషనరేట్:** తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇక నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు నూతన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీనికి సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు .ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మన పెద్దపల్లి జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ లో నిర్మల్ జిల్లా వాసి హత్య



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** విదేశాంగ మంత్రిత్వ శాఖ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో బిజెఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడతాం అని అన్నారు. సొన్ మండల కేంద్రానికి చెందిన ఆష్టం ప్రేమ్ సాగర్ దుబాయ్ లో మృతి చెందడంతో, కుటుంబ సభ్యులు మండల నాయకులు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి విన్నవించుకోగా, నేడు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులతో, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై సెల్ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ప్రేమ్ సాగర్ మృతదేహం స్వదేశానికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని, వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం



- రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే
- ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తా
- బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య భరోసా
- పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరు

**చట్టం పెద్దపల్లి:** రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఎన్నికైన టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కి ఆత్మీయ సన్మాన కార్యక్రమం మంగళవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ.. 40 రోజుల పాటు ఎన్నికల్లో కష్టపడి తన గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో 400 ఎకరాలను అమ్మేందుకు కాంగ్రెస్ సర్కారు ప్రయత్నించిందని.. వెంటనే వాటిని హెచ్ సీయూ పేరు మీద రిజిస్టర్ చేయాలని మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాసిపేట లింగయ్య, గుజ్జుల రామకృష్ణ, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్ చార్జి గోమాత శ్రీనివాస్, రామగుండం అసెంబ్లీ ఇన్ చార్జి సంధ్యారాణి, పెద్దపెల్లి జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కలెక్టర్ తో మల్క కొమరయ్య భేటీ**

బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మంగళవారం పెద్దపల్లి కలెక్టరేట్ లో కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీతో భేటీ అయ్యారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ స్కూళ్లలో ఉన్న మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాను కూడా పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ స్కూళ్లలోనే చదివానని.. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు వాటిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తనపై ఉందని మల్క కొమరయ్య అన్నారు. అంతకుముందు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ రాజిరెడ్డి



**చట్టం /నడికూడ:** నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లిలో, చౌటుపర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ప్రారంభించారు. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. 500 రూపాయల బోనస్ కూడా అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏవో జైసింగ్, ఏపిఎం రమాదేవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్, ఈర్ల చిన్ని, బొల్లె బిక్షపతి, పిఏసిఎస్ సెంటర్ ఇంచార్జ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, చోటా మియా, సిసి కుమారస్వామి, మహిళా సంఘం సభ్యులు హరిత, స్వరూప, నవ్యశ్రీ, లక్ష్మి, మాధవి, ప్రసన్న, హైమ, రమ్య, తిరుమల పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఉద్యోగస్తుల బృందానికి సన్మానం



**చట్టం భైంసా:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీ నారాయణ్ రావు పటేల్ గ నివాసంలో భైంసా యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ అభినవ్ వికాస్ బదిలీపై వారణాసికి వెళ్తున్న సందర్భంగావారి స్థానంలో నిజాంబాద్ అర్బిక్ దినేష్ సత్తార్ మేనేజర్ గా ప్రమోషన్ చెందినందుకు వారికి కమల ఇండస్ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ ముధోని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ వారికి సన్మానించారు. మంచి సేవలతో ప్రజలకు అన్ని విధములుగా అందు బాటులో ఉంటూ ఇలాగే ముందు కొనసాగుతూ ప్రజలకు సేవ చేయాలని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ బ్యాంక్ భైంసా కు బాధిలి పై వచ్చినటువంటి దినేష్ సత్తార్ నారాయణరావు పటేల్ సత్కరించారు.

## బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**చట్టం నేరడిగొండ :** బీఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ మంగళవారం నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై కేసీఆర్ జై కేటీఆర్ జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. కార్యకర్తలు జై అనిల్ అన్న అంటూ నినాదాలు చేస్తూ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**చట్టం /హనుమకొండ:** జిల్లాలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు లోగా అధికారులు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయం నుండి ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొదటి దశలో సొంత స్థలం ఉన్న అత్యంత నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మొదలైందని మిగిలిన గ్రామాలలో గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరీ కోసం నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా వచ్చిన లబ్ధిదారుల ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి మంజూరుకు ప్రతిపాదిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్, పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** భూభారతి చట్టంపై ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ భూభారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)-2025 చట్టంపై రెవెన్యూ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి అధికారులంతా గ్రామాల్లో గ్రామ సదస్సులు ఏర్పాటు చేసి గ్రామస్థులకు, రైతులకు భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యల వివరాలు సేకరించాలన్నారు. భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలుపరచాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని, నూతన చట్టం ప్రకారం భూములకు భూదార్ కార్డులు మంజూరు చేసే వెసులుబాటు కల్పించారని తెలిపారు. భూ విషయాలకు సంబంధించి చిన్న చిన్న సవరణల ప్రక్రియ అత్యంత సులువుగా, వేగంగా పూర్తవుతుందని తెలిపారు. అనంతరం చట్టంలో పొందుపరిచిన అన్ని అంశాలను కూలంకశంగా సుదీర్ఘంగా అధికారులకు కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి లు, తహసీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి



**చట్టం /హనుమకొండ:** వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14వ తేదీన వరంగల్ పర్యటన కు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగేవిధంగా అధికారులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రాజధాని హైదరాబాద్ నగరం లో నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ దేశాల సుందరీమణులకు కాళోజి కళాక్షేత్రం దగ్గర చేయాల్సిన స్వాగత ఏర్పాట్లు, కార్యక్రమాలు, పాల్గొనే వీఐపీలు, ఎంపిక చేయాల్సిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు, బతుకమ్మ ఆటపాట, పోలీస్ బందోబస్త్, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొననున్న వారిలో 30మంది మే 14న వరంగల్ పర్యటన కు వస్తున్న దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి వరంగల్ చారిత్రక, వారసత్వ విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ కు పర్యాటక, వాణిజ్య అభివృద్ధి తోడ్పాటు కు దోహదపడుతుందన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ శివాజీ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఈవెంట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఇద్దరికి జైలు శిక్ష



**చట్టం నవీపేట్ :** నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం నవీపేట్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అభంగపట్నం గ్రామానికి చెందిన పురం అశోక్(37), ప్రకాశం జిల్లాకు చెందిన దాసరి కొండలరావు(35) మద్యం సేవించి వాహనం నడిపినట్లు పరీక్షల్లో నిర్ధారణ అయింది. వారిని మంగళవారం కోర్టులో పోలీసులు హాజరు పరిచారు. స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుల్తాన్ బేగం రెండు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పును ఇచ్చినట్లు నవీపేట ఎస్సై వినయ్ వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అని పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వినయ్ హెచ్చరించారు.

## డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ ఎంపిక



**షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు గౌరవ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. జర్నలిజం, సామాజిక సేవ, మానవతా దృక్పథం, యువత అభివృద్ధి రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ గౌరవం లభించింది. ఈ అవార్డును ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారి తరఫున, వినియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్మార్ట్ అకాడమీ అందజేస్తోంది. అకాడమీ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా, నాంపల్లి తెలుగు యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 17, 2025 (గురువారం)న ఈ గౌరవ డాక్టరేట్ అందజేయనున్నారు. వెంకన్న బాబు జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవంతో పాటు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, వినియోగదారుల హక్కుల సంస్థ, మానవహక్కుల సంఘం, లయన్స్ క్లబ్ వంటి అనేక స్వచ్ఛంద సంస్థల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నారు. ముఖ్యంగా వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో, పేదలకు ఆరోగ్య సేవలందించడంలో ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకన్న బాబు స్పందిస్తూ... ఈ గౌరవం నాకు ఆనందం కలిగిస్తోంది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో నా వంతు కృషిని మరింతగా కొనసాగిస్తాను" అని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ ప్రక్రియ ప్రారంభం




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ (ముగ్గు వేసే ప్రక్రియ) ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పూర్తి చేసిన మార్కింగ్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఏఈ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ ప్రక్రియను దగ్గరుండి చేయించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో గోవింద్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే భూబదలాయింపులు చేపట్టాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** జిల్లాలో అభివృద్ధి పనుల నిర్వహణలో అటవీ భూముల వినియోగానికి సంబంధించి ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం మేరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ భూములపై చేపట్టే అభివృద్ధి పనులకు పరివేశ్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలోనే మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగేలా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ భూముల్లో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ప్రాజెక్టులు, పంచాయతీ భవనాలు తదితర నిర్మాణాల కోసం తప్పనిసరిగా పరివేశ్ పోర్టల్‌లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ జోన్‌లో ఉంటే కేంద్ర, రాష్ట్ర వైల్డ్ లైఫ్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడానికి అటవీ శాఖ రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయంగా పని చేయాలన్నారు. అనంతరం పరివేశ్ పోర్టల్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయానిది చెక్కులను పంపిణీ



**చట్టం, భైంసా:** నిర్మల్ జిల్లా ముదురు నియోజకవర్గం బైంసా కమల జిన్ని ఫ్యాక్టరీలో నారాయణరావు పటేల్ నివాస గృహంలోని బాధ్యత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ చెక్కుల అందజేత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో సిఎం సహాయనిది కింద చెక్కులు రావడం జరిగింది. ఇట్టి చెక్కును సర్నని గంగారెడ్డి 60000₹, తబ్బుసం బేగం 22000₹, అజర్ అలి మొహ్మద్ 60000₹, అనిస బేగం 19000, గొల్లమడ అభిలాష రెడ్డి 35000₹, బోతేకర్ గణపతి 25000₹, ఆడేపల్లి హరిత 60000₹ రూపాయలు సీఎం సహయనిది మొత్తం, డబ్బులు 28,1000₹ పంపిణీ చేసిన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కూ ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణ్ రావు పటేల్ కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే ముత్యం రెడ్డి, బంక బాబు, మాజీ ఎంపీపీ బషీర్, కుబీర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బాసర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మమ్మాయి రమేష్, సీనియర్ నాయకులు జంగం రమేష్, రావి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్పీ సమావేశంలో పాల్గొన్న రాజ్ ఠాగూర్



**చట్టం రామగుండం :** శంషాబాద్ నోవోటెల్‌లో జరిగిన సీఎల్పీ సమావేశం లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణ, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పథకం, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు చర్చించారు.

# గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధికి డైయిరీల ఏర్పాటు

- ముల్కనూరు డైయిరి తరహా నియోజకవర్గంలోని రెండు ప్రాంతాల్లో ఏర్పాటుకు కృషి
- అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి
- బల్దియా పరిధిలోని 16, 17 డివిజన్లో ఎస్ టి పి ల ఏర్పాటుకు వెంటనే స్థల సేకరణ చేయండి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం/పరకాల :** గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేలతో కలసి పరకాల నియోజకవర్గం లో అభివృద్ధి పనుల పురోగతి పై జి డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయంలో మంగళవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచన మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలను పారిశ్రామికవేత్తలుగా కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా డైయిరీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాల డైయిరిల ఏర్పాటు, మార్కెటింగ్, కుట్టు మిషన్ల కేంద్రం ఏర్పాటు, పరకాల నియోజకవర్గం లోని బల్దియా పరిధిలో గల 15, 16,17 డివిజన్లో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. గ్రామీణ పట్టణ ప్రాంత మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించుటకు గాను ముల్కనూరు డైయిరీ తరహా డైయిరీలను పరకాల నియోజకవర్గంలో గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో మరియు దామెర మండలంలో ఏర్పాటు చేస్తున్నట్లు, అందుకు అనువైన స్థలాన్ని కూడా గుర్తించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలు పాలను ఉత్పత్తి చేసి సేకరించి, పట్టణ ప్రాంత మహిళా సంఘాలు మార్కెటింగ్ చేసి విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమర్థవంతంగా మార్కెటింగ్ నిర్వహించుటకు గాను ముందుగా హనుమకొండ,వరంగల్ నగరాల్లోని నాలుగు వార్డుల చొప్పున ప్రతి వార్డులో 35 గృహాలకు ప్రణాళికాబద్ధంగా ఇంటింటి సర్వే నిర్వహించి నాలుగు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. బల్దియా పరిధిలోని ధర్మారం, గొర్రెకుంట, గాడిపల్లి ప్రాంతాల్లో బల్దియా ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.ఈ కేంద్రాల ద్వారా టైలరింగ్ మగ్గం టై అండ్ డై బ్యూటిషన్ కోర్సులను నేర్చుకునే విధంగా మహిళలను అవగాహన కల్పించి ఆర్థికంగా ఎదిగేలా సహకరించాలన్నారు. సంగెం, గీసుకొండ మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రాల్లో మహిళలు శిక్షణ పొందడం ద్వారా వివిధ ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవడంతోపాటు ఆర్థిక పురోగతిని సాధించవచ్చని అన్నారు. పరకాల నియోజకవర్గం బల్దియా పరిధిలోని 15, 16, 17 డివిజన్లో మున్సిపల్ సాధారణ నిధులు, 15వ ఫైనాన్స్ గ్రాంట్స్, ఎస్ ఎఫ్ సి నిధుల క్రింద చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని ఈ సందర్భంగా డివిజన్ల వారీగా శాసనసభ్యులు సమీక్షించారు.672 లక్షల 49 వేల రూపాయల వ్యయంతో 21 అభివృద్ధి పనులను దీపాలపరమైన అనుమతులు మంజూరు కాగా, అందులో కొన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వివిధ పురోగ దశలో ఉన్నాయని, ఇంకను టెండర్ కానీ 9 పనులను వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు లీకేజీలను అరికడుతూ చివరి ఇంటి వరకు మంచినీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఏదైనా కారణాలవల్ల నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఆయా డివిజన్లో బోర్ల ఫ్లషింగ్, ఓపెన్ బావిలకు మూతలు వేయాలన్నారు. పారిశుద్ధ్యం బ్లీచింగ్ ఫాగింగ్ వీధి దీపాల నిర్వహణ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ తదితరుల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జంక్షన్ల విస్తరణ సుందరీకరణ, రహదారుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ జిడబ్ల్యూ ఎం సి వ్యాప్తంగా 66 డివిజన్లలో 2057 జనాభాకు సరిపడా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో బిల్డ్ కాన్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లో భాగంగా 16, 17 డివిజన్లో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో ఏర్పాటుకు ప్రతి డివిజన్లో రెండు ఎకరాల స్థలం అవసరము ఉన్నందున, ప్రభుత్వ స్థలం అందుబాటులో లేనందున ప్రైవేటు స్థలాన్ని వెంటనే గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ వరంగల్ జిల్లాల డిఆర్డిపి లు మేను శ్రీను కౌసల్యా దేవి బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిపి రవీంద్ర రాదేకర్ , సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, సెక్రటరీ అలివేలు డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ డి ఎం సి రజిత టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ్ పరివార్ క్షేత్ర కార్యకర్తలకు సన్మానం



**చట్టం రామగుండం :** భారతీయ జనతా పార్టీ లక్ష్మి నగర్ మండలంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా అయోధ్యలో రామమందిరం నిర్మాణం చేయాలనీ సంకల్పం తో సుమారు 35సంవత్సరాల క్రితం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుండి ప్రాణాలు సైతం లెక్కచెయక ఎన్నో కష్టాలకు ఓర్చి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్య కు బయలుదేరి కరసేవాలో పాల్గొన్న సంఘ్ పరివార్ క్షేత్ర కార్యకర్తలకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లక్ష్మి నగర్ మండల అధ్యక్షులు కోదూరి రమేష్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా పలువురు కరసేవకులు వారి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ 3దశబ్దాలక్రితం జరిగిన ఈ కరసేవ ఇక్కడి ఎందరో జాతీయవాదులకు స్ఫూర్తినిచ్చిందని నేడు బీజేపీ అధికారం లో వుంది అంటే ఎంతోమంది కరసేవకులు ప్రాణత్యాగం చేసిన ఫలితమే అని అన్నారు. వారి స్ఫూర్తితో కార్యకర్తలు నిబద్ధత తో పార్టీ కోసం పని చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా మేరుగు హన్మంత్ గౌడ్ మాట్లాడుతూ ఆ నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి వెళ్లిన 3బృందాలలో ఒక బృందానికి నాయకత్వం వహించే అవకాశం రావడం ఎంతో సంతృప్తి నిచ్చిందని నెల రోజుల పాటు 800 కిలోమీటర్లు నడిచి అయోధ్య దగ్గర్లోని ప్రతాపఘాడ్ ప్రాంతానికి చేరుకొని అరెస్ట్ అయ్యి తరువాత అక్కడి పోలీసుల కళ్ళు గప్పి అయోధ్య కు చెరుకున్నామన్నారు. దేశం మొత్తం నుండి కరసేవకు కార్యకర్తలు రావడంతో ఉత్తరప్రదేశ్ లో మైదానాలు జైళ్లు గా మారాయని ఐనా అక్కడి ప్రభుత్వం కరసేవకులను ఎంతో ఇబ్బంది పెట్టిన మూలయం సింగ్ కాల్పులకు తెగబడిన రామ మందిర నిర్మాణామనే సంకల్పంతో కార్యకర్తలు ముందుకు కదం తొక్కరాని ఆ కరసేవాలో మన ప్రాంతం నుండి 600మంది కార్యకర్తలు పాల్గొనడం సంతృప్తి నిచ్చిందని అన్నారు.. ఆనాడు కార్యకర్తల యోగదానమే నేటి ఈ ఫలితాలని వారి ఇచ్చిన వారసత్వంతో నేటి కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరసేవకులు ఇస్సాంపల్లి వెంకన్న, గిరిధర్ లాల్ రాటి, విజయగిరి వెంకటేశ్వర్లు, నీలం తిరుపతి, వేముల చంద్రమౌళి, గోగుల రవీందర్ రెడ్డి, మడికొండ శ్రీనివాసు, కుంభాల రాజు, నీలం శ్రీనివాస్, నీలం రవి,చెల్పూరి సత్యనారాయణ, నీలం రాధక్క, కుక్కాడపు మురళి, అనవేన సత్యనారాయణ, వెలగం లక్ష్మీనారాయణ, నరసింహస్వామి, తదితరులతో పాటు బీజేపీ జిల్లా నాయకులు ముస్కుల భాస్కర్ రెడ్డి, కోమల మహేష్, అపర్ణ, రాకేష్, అందె రాజకుమార్, మేరుగు శ్రీనివాస్, ఉషాలు, గంధం అజయ్, పెండ్యాల రఘు, జక్కన్న బాలకృష్ణ మ్యాధరవేన రాకేష్, మేకల ఆమని, ఆకాష్ సునానీ, బుంగ మహేష్, కుర్మా అరుంధతి, గుంపుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వారంలో ఒకరోజు పోలీసు అక్క కార్యక్రమం చేపట్టాలి

- ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా వారంలో ఒకరోజు కేజీబీవీ లో మహిళ పోలీసులు నిర్వహిస్తున్న "పోలీస్ అక్క" కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను పర్య వేక్షణ అధికారులుగా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ నీ నియమించి వారంలో ఒక రోజు అట్టి స్కూల్ పిల్లలతో గడపాలని చేపట్టిన ప్రోగ్రాం మీద ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆన్లైన్ లో అందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వద్ద నుండి సమాచారాన్ని సేకరించి తదుపరి దిశానిర్దేశం చేశారు. స్కూల్ లో విద్యా ర్థిని లతో కలసి ఉండి మరియు రాత్రి వారితో బస చేయటం వల్ల వారికి దగ్గరవుతారు తద్వారా వారి సాధక బాధకాలు పంచుకోవచ్చు. తల్లి దండ్రులకు దూరంగా ఉంటూ ఉంటారు కాబట్టి విద్యార్థిని లకు ఎన్నో సమస్యలు ఉంటాయి. వాటిని వినటం వల్లనే సగం బారం తగ్గుతుందని తెలియజేసారు. వారిని మానసికంగా ఉత్తేజపరచాలని తదుపరి చదువుల నిమిత్తం సలహాలు ఇవ్వాలని తెలిపారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించాలంటే ఎలా చదవాలి అనేది వారికి ఇప్పటి నుండే అలవాటు చేయాలన్నారు. ఉదయమే మానసిక ఉల్లాసం కోసం, శారీరకంగా ఉత్తేజం కోసం యోగా కూడా చేయించాలన్నారు. గత కొన్ని వారాలుగా ఈ ప్రోగ్రాం లో చురుగ్గా పనిచేస్తున్న వారిని ప్రశంసించారు. ఈ మీటింగ్ లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఇన్స్పెక్టర్లు అజయ్, నైలు, గోపినాథ్, మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కొండంత భరోసా



**చట్టం రామగుండం :** పెద్దపెల్లి జిల్లా ఎన్.టి.పి.సి మేడిపల్లి సెంటర్ లో మంగళవారం భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమా ఆధ్వర్యంలో నిరుపేద మహిళ చంద్రకళకు గొడుగు అందజేశారు. చంద్రకళ కుటుంబ సభ్యులు అనారోగ్య కారణాలతో కొడుకు కోడలును పోగొట్టుకొని ముగ్గురు పిల్లల సంరక్షణ తానే చూసుకుంటూ ఎన్.టి.పి.సి మేడిపల్లి సెంటర్ లో కూరగాయలు అమ్ముకొని జీవనాన్ని వెళ్ళదీస్తుంది. వేసవి తాపాన్ని తట్టుకోలేక పడుతున్న అవస్థను చూసి యధావిధిగా కూరగాయలు అమ్ముకొనుటకు నీడ ఉండాలనే మంచి ఆలోచనతో తాజా మాజీ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ చేతులమీదుగా కూరగాయల అమ్మకు గొడుగు అందజేశారు. కూరగాయల అమ్మ చంద్రకళ మాట్లాడుతూ ఎండలో కూరగాయలు అమ్ముకుంటుంటే కూరగాయలు త్వరగా వాడి పోయేవని, తద్వారా కొంత నష్టం వాటిల్లేదని, వేసవి తాపాన్ని తట్టుకోలేక నాకు ఎండ దెబ్బ తగిలి లేదని తెలిపింది. భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇచ్చిన పెద్ద గొడుగు వల్ల వీలైనాన్ని కూరగాయలు అమ్ముకోవడానికి, ఎండ బారి నుండి రక్షణ పొందడానికి ఉపయోగకరంగా ఉంటుందని, నా దీన పరిస్థితిని అర్థం చేసుకొని గొడుగు అందజేసిన భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని భావోద్వేగాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు మహేష్, పల్లికొండ రాజేష్ పాల్గొన్నారు.

## ఎస్పీకి ఫిర్యాదు చేసిన లింగంపేట్ అంబేద్కర్ సంఘం నేతలు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** జిల్లా కేంద్రం లోని కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సినీ దౌర్జన్యంగా తీసివేసి అంబేద్కర్ సంఘం సభ్యుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్య పదజాలంతో వాడుతూ దళిత నాయకుడు మాజీ ఎంపీపీ ముదాం సాయిలు బట్టలు తిసివేసి ప్యాంట్ లాగి చింపేసి పోలీస్ జిబ్ లోకి ఇడ్చుకెళ్ళారని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ తరలించారు. నెల్లూరి గంగారాం పోతాయిపల్లి, ద్యామని భూపతి మోతే, గాన్నారం ఆశయ్య పోతాయిపల్లీ, గన్నరం అల్లూరి పోతాయిపల్లి లను లింగంపేట్ పోలీస్ స్టేషన్ తరలించి అంబేద్కర్ జయంతి జెండా ఆవిష్కరణ కార్యక్రమనీ నిలిపివేసిన ఎల్లారెడ్డి CI రవీందర్ నాయక్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్పీ కీ సీఐ పైన పిర్యాదు చేసిన అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం, మండల అధ్యక్షులు సంగమేశ్వర్, గౌరవ అధ్యక్షులు గంగారాం,మండల ఉపాధ్యక్షులు భూపతి, జిల్లా నాయకులు లేగ్గేల.రాజు, అషయ్య, అల్లూరి, మన్నె శ్రీనివాస్, సాయిలు, క్రాంతి, చెన్నం సాయిలు, భూషణం పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఎస్సై వెంకట్రావు ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అపరిచితుల నుండి ఫోను కాల్ వచ్చి బ్యాంకు సంబంధించినటువంటి ఓటిపి అడగడం నంబరు చెప్పడం వారు అడిగితే వారికి ఎలాంటి బ్యాంక్ అధికారులు ఎప్పుడు ఫోన్ చేసి ఓటీపీలు అడగరని సూచించారు. అలాగే ఆశ చూపి ముగ్గులో దించి వారి బ్యాంకు అకౌంట్లో ఉన్న డబ్బులను మొత్తం గుల్ల చేస్తున్నారని అన్నారు. అనంతరం వారు వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు నంబర్ ప్లేట్ సరిగ్గా లేని పలు వాహనాలను వారు సీజ్ చేశారు. ప్రతి వాహన చోదకుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. కచ్చితంగా సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ప బైక్ నడిపించే కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు అలాగే మద్యపానం సేవించి వాహనాన్ని నడపరాదన్నారు. ఈ సందర్భంగా నంబర్ పేట సరిగ్గా లేని వాహనాలకు అలాగే సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనాలకు ఫైన్లు వేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్ నాయక్, మదన్ లాల్, జయ్ ఆయుర్వేదం కాసా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం తేది 14 04 2025 రోజున రాత్రి 08: 45 గంటల సమయంలో గాజులపేట మేట్ పల్లికి చెందిన జక్కం భూమేష్ తండ్రి చిన్న రాజం అనునతను అతని వద్ద పని చేస్తున్న మఠంవాడ, మేట్ పల్లికీ చెందిన చింతల సాయిలు అను వారిద్దరూ కలిసి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ తీసుకోని ఇసుకను ఇబ్రహీంపట్నం లో దింపిరావడానికి వెళ్లగా రేగుంట ఇబ్రహీంపట్నం కెనాల్ పక్కనగల దారిలో ఇబ్రహీంపట్నం శివారులో నా భర్త నడుపుతున్న ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ టైర్ కింద నా భర్త పడటం వలన అక్కడికక్కడే మృతిచెందాడు. సాయిలు కుడి కాలుకి తీవ్రమైన రక్త గాయాలయ్యాయి వెంటనే సాయిలు ని చికిత్స నిమిత్తం మేట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారని మృతుని భార్య అయిన జక్కం మాధురి భర్త భూమేష్, 28 సంవత్సరాలు ముదిరాజ్, గాజులపేట మేట్ పల్లి అనునామె ఫిర్యాదు ఇవ్వగా ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## టీమిండియా బంగ్లాదేశ్ షెడ్యూల్ రిలీజ్

- ఆగస్టు 17 నుంచి సిరీస్ ప్రారంభం
- మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనున్న భారత్



**స్పోర్ట్స్:** ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ అనంతరం భారత టీమ్ ఆగస్టులో బంగ్లాదేశ్ లో పర్యటించనున్నది. ఈ పర్యటనలో టీమిండియా మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనున్నది. బీసీసీఐ మంగళవారం టీమిండియా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆగస్టు 17న మొదలుకానున్నది. రెండో వన్డే మ్యాచ్ ఆగస్టు 20న మీర్పూర్‌లో జరుగుతుంది. ఈ రెండు వన్డేలు మీర్పూర్‌లో జరుగుతాయి. మూడో మ్యాచ్ ఆగస్టు 23న చిట్టగాంగ్ వేదికగా నిర్వహించనున్నారు. ఆ తర్వాత టీ20 సిరీస్ మొదలు కానున్నది. తొలి మ్యాచ్ ఆగస్టు 26న, రెండో మ్యాచ్ ఆగస్టు 29న, చివరి మ్యాచ్ అదే నెల 31న జరుగనున్నాయి. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఆగస్టు 13న ఢాకా చేరుకోనుండగా.. పర్యటన ముగించుకొని సెప్టెంబర్ 1న తిరిగి స్వదేశానికి చేరుకుంటుంది. అంతకు ముందు టీమిండియా టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఈ పర్యటనలో బ్రిటీష్ జట్టుతో భారత్ ఐదు టెస్టులు ఆడనున్నది. ఈ సిరీస్ జూన్ 20న ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్ లీడ్స్‌లో జరుగుతుంది. రెండో టెస్ట్ జూలై 2 నుంచి బర్మింగ్ హోమ్‌లో, మూడో మ్యాచ్ జులై 10 నుంచి లార్డ్స్‌లో, నాలుగో టెస్ట్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో, ఐదు టెస్ట్ 31 నుంచి ఓవల్ వేదికగా జరుగనున్నది.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com